ప్రకాశం జిల్లా తేది: 25.02.2024

గ్రూప్-2 స్క్రీనింగ్ టెస్ట్ (ఆబ్జెక్టివ్ టైప్) వ్రాత పరీక్షా కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లను స్వయంగా పరిశీలించిన ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ పి. పరమేశ్వర రెడ్డి, ఐపియస్ గారు

పరీక్షకు బందోబస్తు విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారులు మరియు సిబ్బందికి పలు సూచనలు.

జిల్లాలో గ్రూప్-2 స్క్రీనింగ్ టెస్ట్ (ఆబ్జెక్టివ్ టైప్) వ్రాత పరీక్షా జరుగుతున్న సందర్భముగా జిల్లా ఎస్పీ గారు ఒంగోలులోని క్విజ్ ఇంజనీరింగ్ కాలేజ్, రైస్ ఇంజనీరింగ్ కాలేజ్,ఎకెవికె కాలేజ్, నాగార్జున డిగ్రీ కాలేజ్ మరియు ఎస్ఎస్ఎన్ కాలేజీల పరీక్షా కేంద్రములను స్వయంగా తనిఖీ చేసి, అక్కడి భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. పరీక్షా కేంద్రాల వద్ద బందోబస్తు విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారులు మరియు సిబ్బందికి పలు సూచనలు తెలియచేసినారు.

పరీక్షా కేంద్రంలోకి స్మార్ట్ వాచ్, మొబైల్ ఫోన్స్, ఐపాడ్ మరియు ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించరాదని, పరీక్షా కేంద్రాల పరిసరాల్లో పరీక్షకు కేటాయించిన సిబ్బంది తప్ప ఇతర సిబ్బంది, వ్యక్తులు గానీ ఉండకుండా చూడాలని, పరీక్షలు ప్రశాంత వాతావరణంలో ఎటువంటి విమర్శలకు తావులేకుండా సమర్ధవంతంగా నిర్వహించడానికి పకడ్బందీ చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులు మరియు సిబ్బందిని ఆదేశించారు. అనంతరం పరీక్ష జరుగుతున్న తీరును పరీక్ష కేంద్ర అధికారులను అడిగి తెలుసుకున్నారు. పరీక్ష సమయంలో అభ్యర్థులకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.

ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 49 పరీక్షా కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు, అవకతవకలు జరగకుండా పటిష్టమైన భద్రత చర్యలు చేపట్టామని, పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తున్నామని, పరీక్షా కేంద్రాల దగ్గరలో జిరాక్స్/ ప్రింటింగ్ సెంటర్లు మూయించివేసామని, పరీక్షా సమయంలో ఎటువంటి ట్రాఫిక్ అంతరాయం లేకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకున్నామని, ప్రశ్నపత్రాల తరలింపు, సమాధాన పత్రాలు డిపాజిట్ చెయ్యడానికి తగిన ఎస్కార్ట్ ను నియమించామని, కొన్ని పరీక్షా కేంద్రాల వద్ద అదనపు సిబ్బందిని ఏర్పాటు చేశామని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్ష ప్రశాంతమైన వాతావరణంలో సజావుగా జరగడానికి పోలీస్ శాఖ తరఫు నుండి అన్ని చర్యలు తీసుకున్నామని తెలియచేసినారు. మాస్ కాపీయింగ్, మాల్ ప్రాక్టీస్ కు అభ్యర్థులు పాల్పడినా వారికి ఎవరైనా సహకరించినా చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ గారు హెచ్చరించారు.


ADMINISTRATIVE BLOCK

